రాగం : తాళం : గానం :
రచన : డా॥ తిరుమల శ్రీనివాసాచార్య సంగీతం : కె. రామాచారి

# 69. అధరాలన్నీ

ప॥ అధరాలన్నీ పాడనీ మధురమైన పాట
హృదయాలన్నీ యెదగనీ హిమగిరులై ఈ పూట ॥ అధరాలన్నీ ॥

చ॥1 ప్రతి మొక్క పారిజాతమై పూయనీ
ప్రతి పక్షీ వరభృతమై కూయనీ
హాసంతో వికాసంతో
ఈఅవనీ చక్రం నిండనీ ॥ అధరాలన్నీ ॥

చ॥2 ప్రతిదీపం భానుబింబమై వెలగనీ
ప్రతి రూపం, గంగానదియై కదలనీ
జ్యోతులతో నవచేతనతో
నర జాతి సమస్తం నిండనీ ॥ అధరాలన్నీ ॥